క్లుప్తంగా

వాంకోవర్ నగరంలో నృసింహుడి కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట: కెనడా దేశంలోని వాంకోవర్ నగరంలో తెలంగాణ కెనడా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆలయ విశ్రాంత ప్రధానార్చకుడు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, ఏఈఓ గజవెల్లి రఘు సమక్షంలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాన్ని శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో వాం కోవర్ నగరంలోని తెలుగు వారు అధికంగా పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.

స్వర్ణగిరిలో 'తిరువీధి' సేవ


స్వామి వారికి తిరువీధి ఉత్సవ సేవ నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి: పట్టణ శివారులోని స్వర్ణగిరి క్షేత్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి వారికి తిరువీధి ఉత్సవ సేవ కార్యక్రమాన్ని ఆయల అర్చకులు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్రనామార్చన సేవ, నిత్య కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం సుమారు 5వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబి ర్యాలీ

వలిగొండ: మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్తను స్మరిస్తూ జామ మసీద్ నుంచి రాజీవ్ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ అఖిల్ పాషా, మజీద్ ఇమామ్ రహమత్ రజా, అబ్దుల్ సమ్మద్, ఎండీ జిలాని, ఎండీ దాదా ఫక్రుద్దీన్, ఎండీ సైదాని, ఎండీ అఫ్రోజ్, మాక్సుద్ ఖాన్, ఎండీ గౌస్ పాల్గొన్నారు.

భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొలనుపాకలో శ్రీమాతా పితృ గోక్షేత్రంలో ఆదివారం భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రవచనకారులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి భక్తులకు ప్రవచనాలు బోధించారు. ఆరోగ్యం కోసం, మహా సౌర హోమం, వివాహం కోసం స్వయంవరం పార్వతి హోమం నిర్వహించినట్లు గోక్షేత్రం అధ్యక్షులు బిజుమళ్ల బిందుమాధవ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతపై ప్రచారం

బీబీనగర్ : మండలంలోని ముగ్దుంపల్లి, భట్టుగూడెం గ్రామాల్లో ఆదివారం త్రైతసిద్ధాంత ప్రభోధ సేవా సమితి, ఇందు జ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో త్రైతసిద్ధాంత భగవద్గీతపై ప్రచారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు దేవేందర్, లత, జయమ్మ, శంకర్, ధనలక్ష్మి, లక్ష్మీనారాయణ బుచ్చిబాబు, శివరామకృష్ణ ఉన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

రామన్నపేట : గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నిర్వహించిన ఆ సంఘం మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి బొల్లగోని జయరాములు, నాయకులు రాగిరి కృష్ణయ్య, గాజుల ఆంజనేయులు, బావండ్లపల్లి బాలరాజు, సాయికుమార్, ఎర్ర రవిందర్, లెనిన్, జితేందర్, తొల్పునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడు ఇలియాస్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఇలియాస్ తనకున్న ఇల్లు పాతబడడంతో వేరో ఇంట్లో అద్దెకు ఉంటూ నూతనంగా ఇల్లు నిర్మాణం చేసుకుంటున్నారు. కాగా ఇత్తడి, ఇతర సామాగ్రి పాత ఇంట్లోనే ఉంచినట్లు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం ఇంట్లోకి ప్రవేశించి సమారు రూ.40వేల విలువ చేసే ఇత్తడి వస్తువులు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. చోరీ జరిగినట్లు గుర్తించి 100 నెంబర్ డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

తన్వికకు 'స్వర్ణ బాలాజీ' అవార్డు

భూదాన్‌పోచంపల్లి : భువనగిరిలోని స్వర్ణగిరి కల్యాణ మండపంలో ఆదివారం సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన చిన్నారి మునుకుంట్ల తన్విక చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకొంది. సిరి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ వీరేశ్, కూచిపూడి రిథమ్స్ సొసైటీ వ్యవస్థాపకులు నారామల్ల శివప్రసాద్ చేతుల మీదుగా తన్వికకు 'స్వర్ణ బాలాజీ అవార్డును' అందజేశారు.

అట్టహాసంగా సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్

- అండర్-16 జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక
- నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్న క్రీడాకారులు

ఆలేరు: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్‌క్లబ్ ఆవరణలో 35వ సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్ అట్టహాసంగా జరిగాయి. రంగురంగుల జెర్సీలతో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన అండర్-16 క్రీడాకారులు 190మంది పాల్గొన్నారు. ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై సెలక్షన్స్‌ను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన సూచించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య పర్యవేక్షణలో సెలక్షన్స్ జరిగాయి. 14మంది బాలికలు, 14మంది బాలురులతో కూడిన అండర్-16 యాదాద్రి జిల్లా కబడ్డీ జట్లను ఎంపిక చేసినట్టు పూలనాగయ్య తెలిపారు. ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముష్కల్ పట్టణంలో జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో జిల్లా జట్లు పాల్గొంటాయని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి గంధమల్ల కుమార్, సహాయ కార్యదర్శి సింగం విజయ్, ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్,మాదాసు జోసెఫ్‌తోపాటు పీఈటీలు, ఫ్రెండ్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్


పోటీలో తలపడుతున్న క్రీడాకారులు


సెలక్షన్స్‌కు హాజరైన క్రీడాకారులు

ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదు

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్


మాట్లాడుతున్న జహంగీర్

భువనగిరి: అధ్వానంగా ఉన్న రోడ్లపై ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. ఆదివారం మండలంలోని అనాజీపురం గ్రామంలో నిర్వహించిన సీపీఎం భువనగిరి మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. రోడ్ల పై ఏర్పడిన గుంతలు పూడ్చడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారన్నారు. అంతకు ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిగా సభ్యులు కొండమడుగు నర్సింహ, గునుగుంట్ల శ్రీనివాస్, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, నాయకులు దయ్యాల నర్సింహ్మా, కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, అబ్దుల్లాపురం వెంకటేశం, ఎల్లయ్య, మైసయ్య, యాదగిరి, బాలనర్సింహ, వెంకటేష్, అంజిరెడిడ, బాలయ్య, సతీష్, కళ్యాణి, గీత, భాను తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు: చౌటుప్పల్ పట్టణంలో ఈ నెల 19న నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ జిల్లా మహా సభలకు సంబంధించిన కరపత్రాలను ఆ సంఘం నాయకులు ఆదివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొంపెల్లి గంగయ్య, ప్రధాన కార్యదర్శి కూరెళ్ల నర్సింహ్మ, నాయకులు ఎస్.కె.శ్రీను, గుడుపూడి రాజు, ఎండీ.జాని, చేకూరి శ్రీశైలం, మల్లెపాక లింగమంతులు, అబ్బాస్, జిట్ట మల్లేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లోనే విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లాలి


మోత్కూరు : విద్యార్థినుల తల్లులతో మాట్లాడుతున్న రాజాలుబాయి

మోత్కూరు : సెలవుల్లోనే విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లాలని మోత్కూరు ఎస్సీ బాలికల వసతి గృహ ప్రత్యేకాధికారి డి.రాజాలుబాయి అన్నారు. ఎస్సీ బాలికల వసతి గృహంలో ఆదివారం విద్యార్థినుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సదుపాయాలను ఉపయోగించుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. సదుపాయాలను ఉపయోగించుకుంటూ చదువులో సత్ఫలితాలు సాధించాలని సూచించారు. సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలను సాధించాలని సాంఘిక సంక్షేమ అధికారిణి చంద్రకళ అన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ బాలిక వసతిగృహంలో తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ట్యూటర్‌ను నియమించి ఉదయం, సాయంత్రం వేళలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు.

'సాయుధ' చరిత్రను నేటి తరానికి తెలియజేయాలి


తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరి : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని బస్వాపురం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ముదిగొండ జమ్మయ్య, దుర్గపత్తి గౌరయ్య, వర్రె నరసయ్యల స్థూపాల వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న జరుపుకునే తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, గ్రామ కార్యదర్శి ముదిగొండ ఠాగూర్, మునునూరి చంద్రశేఖర్, నాయకులు బాలస్వామి, నరసింహ, నరసయ్య, బిక్షపత్తి, జమ్మయ్య, ఐలయ్య, మహేష్, బసవయ్య, విష్ణు, వీరయ్య, బాలరాజ్, చక్రపాణి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేవా పక్షం కార్యక్రమాలను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న చందా మహేందర్‌గుప్తా

యాదగిరిగుట్ట : పీఎం నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్‌గుప్త, కాధూరి అచ్చయ్య పిలుపునిచ్చారు. ఆదివారం యాదగిరిగుట్ట బీజేపీ మండల కార్యశాల సేవ పక్షం కన్వీనర్ గోపగాని ప్రసాద్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 17న అన్ని గ్రామాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ, రక్తదాన శిబిరం, 18న స్వచ్ఛ భారత్‌తో పాటు అమ్మ పేరుతో గ్రామానికి 25 మొక్కలు నాటాడం, 27న దివ్యాంగులను సన్మానించి, అక్టోబర్ 2న మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రీల విగ్రహాలకు నివాళులర్పించాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు గంధమల్ల మహేష్‌గౌడ్, గుంటిపల్లి సత్యనారాయణ, కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, దేవరకొండ నారాయణ, వీరస్వామి, శారాజీ లక్ష్మయ్య, భరత్, కో కన్వీనర్లు బండి మహేష్, సాయి, శ్యామ్, గుండె నర్సింహులు, కుమార్, కర్రె మహేందర్, శ్రీశైలం పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

చౌటుప్పల్ : ఈ నెల 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తూ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 02వ తేదీ వరకు పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దూడల భిక్షంగౌడ్, ఊడుగు యాదయ్యగౌడ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేషం, పొట్టబత్తిని బాలనర్సింహ, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసచారి, యాస అశోక్‌రెడ్డి, తోకల మహేందర్‌రెడ్డి, దిండు భాస్కర్, పబ్బతి శేఖర్, గుర్రం రవీందర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

బొమ్మలరామారం : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, యా దగిరి, బిక్షపతి, ముద్దం మధుసూధన్ రెడ్డి, దేశెట్టి సత్యనారయణ, ప్యారారం వెంకటేష్, పున్నమ్మ, నల్లగొండ వెంకటేష్ పాల్గొన్నారు.

చేనేత రుణాలు మాఫీ చేయాలి

సంస్థాన్ నారాయణపురం : చేనేత కార్మికులు తీసుకున్న రుణాలను వెంటనే మాఫీ చేయాలని పద్మశాలి సంఘం పుట్టపాక గ్రామ అధ్యక్షుడు గజం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పుట్టపాక గ్రామంలో పద్మశాలి సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశంలో వెంకటేశం, సూర్యమ్, లక్ష్మణ్, చంద్రశేఖర్, రాములు, ఉపేందర్, నర్సింహ, యాదగిరి, రాములు, సాంబయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామం నుంచి ముశిపట్ల మీదుగా మోత్కూరు వరకు ఉన్న బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం ఆ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువరు నాయకులు మాట్లాడుతూ అధ్వానంగా ఉన్న రోడ్డుపై నిత్యం ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు దడిపల్లి ప్రభాకర్, కురుమేటి యాదయ్య, పాటి శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల చంద్రయ్య, దడిపల్లి సైదులు పాల్గొన్నారు.

జగదీశ్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

మోత్కూరు : మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్రనాథ్, కొణతం యాకూబ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ అన్నారు. ఆదివారం మోత్కూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై విమర్శలు చేసే స్థాయి మందుల సామేల్‌కు లేదన్నారు. రెండు పర్యాయాలు జగదీశ్‌రెడ్డి పుణ్యమే గిడ్డంగుల సంస్థ చైర్మన్ పదవి మందుల సామేల్ పొందారని గుర్తు చేశారు. సమావేశంలో మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు రాంపాక నాగయ్య, నాయకులు పైళ్ల దయాకర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేష్, మర్రి అనిల్‌కుమార్, సామ పద్మారెడ్డి, కొణతం మహేందర్‌రెడ్డి, విద్యాసాగర్, గుంటి దేవా పాల్గొన్నారు.

సంస్కృత పాఠశాలను తులసీ కాటేజీలోకి తరలించాలి

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్కృత విద్యా పీఠం (పాఠశాల)ను తులసీ కాటేజీలోకి తరలించాలని పలువురు సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో సంస్కృత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈఓ వెంకట్రావ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, మహేందర్, బబ్బూరి శ్రీధర్, కమహేందర్, పేరబోయిన బంగారు, పెంటయ్య, ఆరె పుష్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


భూదాన్‌పోచంపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


తుర్కపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో మాదాపూర్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1985-86 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేష్, తడక విష్ణుదాస్, మెరుగు యతినందం, పిట్ట ఇందిర, మొద్దు సంజీవరెడ్డి, మేకల చొక్కారెడ్డి, దోర్నాల శేషగిరి, అనుజ, గుర్రం వెంకటేష్, పెండెం పాండురంగం, కర్నాటి బాలరాజు, చంద్రయ్య, శ్రీనివాస్, ఆకుల రాంచంద్రం, మురళి, వారాల యాదిరెడ్డి, రాపోలు భాస్కర్, యాదగిరి, నరేందరెడ్డి, మల్లారెడ్డి, జంగారెడ్డి, అంకం యాదగిరి, నర్సింహ, జగన్, దశరథ, బ్రహ్మచారి, రచ్చ వెంకటేష్, డబ్బీకార్ కాశీనాథ్, సాహేశ్, చింతల అశోక్, భారత రఘు, సుబ్రమణ్యం, మృత్యుంజయ, రజని, ధనలక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలోని హరి విద్యాలయం ఉన్నత పాఠశాల 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరినొకరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న నాటి స్నేహితులతో సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముద్దసాని రవీందర్‌రెడ్డి, చిట్టిబాబు, రమేష్, అభినయ శ్రీనివాస్, వనం నర్సయ్య, మల్లిఖార్జున్, మదన్‌మోహన్, ఆవుల వెంకన్నలను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు గంధం శ్రీరమణ, ఆరాని సంతోష్, మురారిశెట్టి శ్రీను, ఎం.కృష్ణ, ఎడ్ల రాజు, కొత్త శ్వేత, కొయ్యలకారి ప్రవంతి, తోట శోభ, నాగమణి, రేణుక, రమేష్, ఉపేంద్రాచారి, సంపత్, పాండు, ఆంజనేయులు, రాజు, లక్ష్మీనారాయణ, మురళీ, నర్సిరెడ్డి, రాజిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, కేశ రవి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


చౌటుప్పల్ రూరల్ : కొయ్యలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..


రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో..

మోత్కూరు ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ సభ్యులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య, ప్రజా భారతి అధ్యక్షుడు బోల్ల హన్మంతు, ప్రధాన కార్యదర్శి బయ్యని వెంకటేశ్వర్లు, కోశాధికారి వారాల యాదగిరి, ఉపాధ్యక్షులు రామ్‌ప్రసాద్, దర్శనం వెంకన్న, డి.అరవిందరాయుడు, కె.మహేందర్, తౌర్ర ఉప్పలయ్య, గుమ్మడెల్లి వెంకన్న, గాదె వెంకటేశ్వర్లు, బాలరాజు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని మాదాపూర్ జెడ్పీ హైస్కూల్ 2010-11 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మాదాపూర్‌లోని శ్రీసాయి కళ్యాణ వేదికలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, కృష్ణమాచార్యులు, మక్సుద్దీన్, మనోజ్‌కుమార్, మల్లేశం, చిత్తరంజన్, రాజు, వసంత, సుజాత, గీత, పుష్పలత పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1986-87 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1979-80 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, పిసాటి ముత్యంరెడ్డి, జైపాల్‌రెడ్డి, సురేందర్, భాస్కర్, గోవర్ధన్, అనసూయ, రాజేశ్వరి, సత్తిరెడ్డి, రాములు, బుచ్చిరెడ్డి, మధుసూదన్, స్వరూప, అర్చన, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గత బీఆర్ఎస్ పాలనతోనే ఇబ్బందులు


మాట్లాడుతున్న అవైస్‌చిస్తీ

భువనగిరిటౌన్ : గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పిదాలతోనే ఇప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జగదేవ్‌పూర్ - భువనగిరి రోడ్డు బాగు చేయలేదని విమర్శించారు. మున్సిపాలిటీలో అనాలోచితంగా చేపట్టిన పనులను ఇప్పుడు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సరి చేస్తున్నట్లు తెలిపారు. హెచ్ఎండీ నుంచి రూ. 56 కోట్లు నియోజకవర్గానికి తెచ్చిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం, బర్రె జహంగీర్, కె. సోమయ్య, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, లయిఖ్‌అహ్మద్, ఈరపాక నర్సింహ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

సీబీఐ విచారణ జరిపించాలి

మోత్కూరు : గ్రూపు-1 నోటిఫికేషన్ పరీక్ష ఫలితాలు, నియామకాల్లో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ మాజీ అధ్యక్షుడు మర్రి అనిల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఉచిత వైద్య శిబిరాలు

బీబీనగర్ : మండలంలోని వెంకిర్యాల, పడమటి సోమారం గ్రామాల్లో గురుకుల ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, హెల్త్ సూపర్‌వైజర్ జ్యోతి, పావని, స్రవంతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీరిక అంజిరెడ్డి శనివారం రాత్రి మృతి చెందారు. సోమవారం పంతంగిలో ఆయన అంత్య క్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంజిరెడ్డి మృతి పట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ సంతాపం తెలిపారు.

సహకార సంఘంపై దుష్ప్రచారం తగదు

మోత్కూరు : సహకార సంఘంపై దుష్ప్రచారం చేయడం తగదని ఆ సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ పేలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. నాగార్జున రైతు సేవా సహకార సంఘం ద్వారా పంపిణీ చేస్తున్న యూరియాపై కొంతమంది కావాలనే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. 2యూరియా బస్తాల చొప్పున పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ పోటీలకు మత్స్యగిరి ఎంపిక

రామన్నపేట : మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన మేడబోయిన మత్స్యగిరి ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగుల నరేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న వలిగొండ మండలం పులిగిల్లలో జరిగిన అండర్-14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

రాజాపేట: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ ఆదివారం తెలిపారు. మండలంలోని పుట్టగూడెం గ్రామంలో ఇసుకను ట్రాక్టర్లలో తరలిస్తున్న సమాచారం రావడంతో అక్కడికి చేరుకుని పట్టుకున్నట్లు తెలిపారు. పంబ కర్ణాకర్, గజం వంశీ, గౌర వినయ్‌లకు చెందిన ట్రాక్టర్లను పట్టుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

రాజాపేట : మండలంలోని పుట్టగూడెంలో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ముడావత్ రవీందర్ ఇంట్లో సోదాలు చేసి 25 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆన్‌లైన్‌లో గేదెల విక్రయం పేరుతో టోకరా

భువనగిరి: ఆన్‌లైన్‌లో గేదెల విక్రయం పేరుతో సైబర్ నేరగాళ్లు ఓ వ్యక్తిని మోసం చేసిన ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలం గౌసనగర్ గ్రామానికి చెందిన పాక భానుప్రసాద్ ఈ నెల 9న ఇన్‌స్టాగామ్‌లో రీల్స్ చూస్తుండగా.. గేదెలు విక్రయిస్తామని ఓ మొబైల్ నంబర్ కనిపించడంతో దానికి ఫోన్ చేశాడు. అవతలి వ్యక్తి ఒక్కో గేదె ధర రూ. 65వేలు అని చెప్పాడు. దీంతో తనకు రెండు గేదెలు కావాలని భానుప్రసాద్ చెప్పడంతో.. తనకు రూ.1.20 లక్షలు చెల్లిస్తే మీ అడ్రస్‌కు గేదెలను పంపిస్తామని సదరు వ్యక్తి చెప్పాడు. దీంతో భానుప్రసాద్ ఫోన్ పే ద్వారా రూ. 1,17,749 చెల్లించాడు. మిగిలిన డబ్బులు కూడా పంపిస్తే రెండు గంటల్లో గేదెలను పంపిస్తామని చెప్పడంతో.. భానుప్రసాద్‌కు అనుమానం వచ్చి 1930 నంబర్‌కు కాల్‌చేసి సైబర్ క్రైంకు ఫిర్యాదు చేశాడు. అదేవిధంగా శుక్రవారం పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

'గుట్ట' లో లాడ్జి సీజ్

యాదగిరిగుట్ట : పట్టణంలోని ఓ లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తు పట్టుబడిన నలుగురు వ్యక్తులను రిమాండ్ చేయడంతో పాటు లాడ్జిని సీజ్ చేసినట్లు పట్టణ సీఐ భాస్కర్ ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. వివరాల ప్రకారం.. శనివారం పట్టణంలోని రాధాకృష్ణ ఫ్యామిలీ రూమ్స్, లాడ్జిలో తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలడంతో లాడ్జిని సీజ్ చేయడంతో పాటు వ్యభిచారం చేస్తున్న మహిళను, సహకరించిన వారిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

సీఐటీయూలో పలువురి చేరిక

భువనగిరిటౌన్ : జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల్లో మెప్మా పరిధిలో పని చేస్తున్న ఆర్‌పీలు ఆదివారం సీఐటీయూ భవనంలో సభ్యత్వం తీసుకుని ఆ సంఘంలో చేరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, నాయకులు మాయ కృష్ణ, మంగ వెంకటేష్, పరుష రాములు, సృజన, నవనీత పలువరు నాయకులు తదితరులు ఉన్నారు.